నల్లగొండ **వార్త**

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 16, ఆగష్టు 2023 | 16 పేజీలు






- రూ. 36,270 కోట్లతో జిల్లా అభివృద్ధి
- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు
- అమరుల త్యాగ ఫలితంగానే అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జగదీష్‌రెడ్డి

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



## అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వం

ప్రభాతవార్త, సూర్యాపేట : కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని, జిల్లాలో అభివృద్ధితో పాటు సంక్షేమ రంగానికి రూ. 36,270 కోట్లను ఖర్చు చేసినట్లు, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడంతో వినూత్న కార్యక్రమాలతో వ్యవసాయ రంగం అద్భుతమైన ఫలితాలు సాధించిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.



## ఊపిరి కోసం వరినారు

# ఆరాటం

### సాగునీటి కోసం రైతు పోరాటం

గరిడేపల్లి, ప్రభాతవార్త : ఆయకట్టులో నీరందక నారు ఎండిపోతుంది. రైతుల గుండె రోజురోజుకు బరువైపోతుంది.తీవ్ర వర్షాబావ పరిస్థితుల్లో సాగునీరందక వేసిన నారుమళ్లలో నేల తడి ఆరిపోతుంది. కరెంటు ఉన్నా భూగర్భ జలాలు తగ్గి బోర్లు కూడా మొరాయిస్తుండటంతో ఆగి ఆగి పోస్తుండటంతో తడిసిన నేలే మళ్లీ తడుస్తుంది. నారుమ ళ్లు తడుపుకునేందుకు వేసిన పంటకు నీరందించేందుకు రైతులు నానా తంటాలు పడుతన్నారు. రెండు రోజుల క్రితం మండలంలోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన ఒక మోస్తరు వర్షంతో నారుమళ్లు ఊపిరిపోసుకున్నాయి


వివరాలు 2 లో..


- ఖరీఫ్‌కు సాగునీరు అందటం కష్టమేనా.....?
- 530 అడుగులకు చేరితే వారబంధీకి అవకాశం
- వర్షాలు కురవకపోతే సాగు కష్టమే
- బోర్లు నీటికి కూడ వర్షాలే ఆధారం
- ఈనెల 21న జరిగే కష్ణా మేనేజ్‌మెంట్‌బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం







## చరిత్రలో నిలిచిపోయేలా

# సీఎం కెసిఆర్ సభ

### లక్ష మందిని తరలించేందుకు సన్నాహాలు

సూర్యాపేట కల్చరల్, ప్రభాతవార్త : పట్టణంలో ఈ నెల 20న నిర్వహించే సీఎం కెసిఆర్ సభ చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తున్నట్లు 70 ఎకరాల్లో సభాస్థలిని ఏర్పాటు చేసి లక్ష మందిని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారని, జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను గెల్చుకోవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.


2లో..